Assembles Of The Living Elohim, India Presents.................


SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం

Postal Regd. No. H/APM/01
Posted on 30th of Every Month
Annual Subscription Rs.25/-

To
Bro./Sis,

అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ ఎలోహీం - మలికిపురం



Editor & Publisher : Bro. Isaac E. Kusuma,
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : aotleindia@rediffmail.com
Phone : 08862-227613
Cell : 98493-85038

VOLUME : 7 June 2004 Pages : 2 Issue : 78

## అన్ని సమాజములకు ఒకే క్రమము

# ఎవడి ఇష్టం వాడిది అనుట సాతాను మాట

## (యూదులకు - అన్యులకు ఒకే కట్టడ)

**ప్రియ పాఠకులారా !**

ఈ క్రైస్తవ లోకాన్ని పరిశీలించండి. ఒకే ఒక్క బైబిల్ అయినా వందలకొలది డినామినేషన్లు, శాఖలు, గ్రూపులు ఎవడికీ పరిపూర్ణ సత్యం తెలియదు. ఏదో కొంత నిజం చెప్పడం మిగతావన్నీ అబద్ధాలు, ఆచారాలు ప్రజలకు అలవాటు చేసేసి క్రైస్తవ బోధకులు పబ్బం గడిపేసుకుంటున్నారు. పరలోకానికి చేరని అక్రమస్తులంతా బోధకుల వేషం ధరించేసారు. నేను 20 సం॥రాల నుండి చూస్తున్నాను. అందరినీ వాక్యం ద్వారా పరిశీలిస్తున్నాను. ఆల్‌మోస్ట్ అన్ని బోధలూ నేను విన్నాను. ఇంతవరకూ బైబిల్‌లో ఉన్న సత్యాన్ని సత్యంగా బోదించిన వారెవరూ నాకు కనబడలేదు. ఇక ఎవడైనా కనబడతాడు అనే నమ్మకం కూడా నాకు లేదు. వీళ్ళంతా అబద్ధ బోధకులు: ఎవడ్ని పట్టుకుంటున్నా ఏదో సాకు చెప్పి తప్పించుకుంటున్నారో గాని నిజాన్ని గ్రహించేవాడులేడు, నిజాన్ని చెప్పేవాడు అంతకన్నా లేడు. బైబిల్లో బేసిక్ ఎలిమెంట్స్ కూడా తెలియని వాళ్లు పెద్ద పెద్ద బోధకులుగా చలామణి అవ్వుతూ సమాజంలో గొప్ప సాతాను సువార్త చేస్తున్నారు.

అ॥కార్య. 17:11 లోని వారివలె నేను అన్ని బోధలూ పరిశీలించాను. అక్షరజ్ఞానం, ఆచారమేగాని ఆత్మజ్ఞానం అసలు లేనేలేదు. ప్రతీవాడూ రెవరెండే. **అసలు రెవరెండ్ అని ఎవడైతే వాడి పేరు ముందు పెట్టుకుంటాడో వాడే సాతాను బోధకుడు.** అది ఈ విశ్వాసులు గ్రహించాలి. బైబిల్లో ఏ భక్తుడు బిరుదులు తగిలించుకుని హెచ్చించుకోలేదు. యోహాను 3:30, అ.కార్య. 3:12,13, 10:25, 14:11-15, ప్రకటన 22:8,9, న్యాయాధి 8:22,23, 13:15-18, 1కొరింథి 15:9,10, లూకా 17:10, మత్తయి 10:24.

అపోస్తులుడైన సౌలు అన్ని సమాజములకు ఒకే క్రమమును తెలియజేసాడు.

***1 కొరింథీ 4:17 బి అతడు మెస్సీయనందు నేను నడుచుకొను విధమును, అనగా ప్రతి స్థలములోను ప్రతి సమాజములోను నేను బోధించు విధమును, మీకు జ్ఞాపకము చేయును.***

***2 కొరింథీ 11:28 ఇవియును గాక సమాజములన్నిటిని గూర్చిన చింతయు కలదు. ఈ భారము దినదినమును నాకు కలుగుచున్నది.***

సౌలు వ్రాతల ప్రకారం ఆయన అన్ని సమాజాలలోను బోధించాడు. అన్ని సమాజాలకు పత్రికలు వ్రాసి పంపాడు. అటులనే అపోస్తలుడైన యోహాను ప్రకటన గ్రంథంలోని 7 సమాజాలకు వర్తమానం వ్రాసి పంపాడు. ఈ రోజుల్లో ఏముంది? ఎవడి సంఘం గూర్చి ఎవడి ఇన్‌కమ్ గూర్చి వాడికే బాధ గాని మిగతా వాళ్ళను గూర్చిన బాధేలేదే? ఏదో సంస్థలో ఏశావులా జ్యేష్ఠత్వాన్ని అమ్ముకుని, జీతగాడై యుండి గొఱ్ఱెల కాపరిలా (బోధకునిలా) వేషం వేసేసి, బిలాములా సంస్థ డబ్బు సంచి తీసుకుని కూలిబోధ చేస్తూ ఏదో పెద్ద సూపర్‌వైజర్‌లా కటింగ్స్ యివ్వడం (మీకా 3:11) దైవసేవకులం అంటూ ప్రజలను మోసగిస్తూ, సంస్థలకి పాలేరుతనం చేస్తూ బైబిల్లో ఎ,బి,సి,డి లు రాకపోయినా తెలియకపోయినా ఆల్‌జీబ్రా చెప్పేటంత అనుభవనీయుల్లా వీళ్ళ బోధలు చూస్తుంటే నాకు చాలా ఆశ్చరంగా ఉంది.

ఒకసారి బాప్తిస్మం గూర్చి నేను ప్రసంగం చేస్తుంటే నా ప్రక్కనే కూర్చున్నాడు మంచి పొడుగాటి వైట్ అంగీ తొడుక్కుని, సిలువ గుర్తులతో ఉన్న తువాలు వేసుకుని :

"నీళ్ళతో" అని ఉంది అన్నాడు. (నీళ్ళతో ఎవడు యిచ్చాడో మరి?)

బాప్తిస్మమిచ్చిన యోహాను "నీళ్ళతో యిచ్చాడా లేక "నీళ్ళలో" యిచ్చాడా బాప్తిస్మం అని ఎదురు ప్రశ్న వేస్తే ............

"అలాగ యివ్వొచ్చు - ఇలాగ ఇవ్వొచ్చు" అన్నాడు.

రెండు సత్యాలు ఉండవు. ఒకటి ఒప్పు అయితే రెండవది తప్పే అన్నాను. ఆ తప్పులోంచి అతను బయటకు రాలేక "మీరు ఆ వాక్యం తీసుకుంటారు - మేము ఈ వాక్యం తీసుకుంటాం" అన్నాడు. అది సాతాను మాట అన్నాను.

అన్ని సమాజములకు ఒకటే క్రమం, ఎవడి యిష్టం వచ్చినట్లు వాడు నడవకూడదు అన్నాను. ఈ రెండు వాక్యాలు పరిశీలించండి, ఇందులో ఒకటి తప్పు, ఒకటి ఒప్పు. ఏది తప్పో, ఏది ఒప్పో మీరు నాకు వ్రాయండి. ఎందుకు తప్పో, ఎందుకు ఒప్పో కూడా వ్రాయాలి సుమా!

| | | | |
|---|---|---|---|
| 1. | 2 సమూ 24:1 | X 1 దిన 21:1 | యావేయా / సాతానా? |
| 2. | 2 సమూ 24:13 | X 1 దిన 21:12 | కరువు: 7 సం॥లా / 3 సం॥లా? |
| 3. | 2 దిన 36:9 | X 2 రాజులు 24:8 | 8 సం॥లా / 18 సం॥లా? |
| 4. | 2 సమూ 10:18 | X 1 దిన 19:18 | 700 కాల్బలమా / 7000 కాల్బలమా? |
| 5. | 1 రాజులు 7:26 | X 2 దిన 4:5 | 9 గరిశెలా / 30 పుట్లా? |
| 6. | 2 దిన 9:25 | X 1 రాజులు 4:26 | 4 వేల శాలలా / 40 వేల శాలలా? |
| 7. | మత్తయి 3:11 | X మత్తయి 3:16 | నీళ్ళతోనా / నీళ్ళలోనా? |

మీకు వీటికి సమాధానం దొరకకపోతే నేరుగా బైబిల్ సొసైటీవారిని అడగండి. ఎందుకు ఇలా తప్పులు ప్రింట్ చేస్తున్నారో తద్వారా వీరికి వచ్చే లాభమేంటో తెలుసుకోండి నేను అడుగుతుంటే సమాధానం చెప్పలేక బాధపడుతున్నారు. పాఠకులైన మీరు అడగడమే మంచిదేమో! **బైబిల్ సొసైటీ వారి ఘోరమైన మోసం తరువాత తెలియపరుస్తాను.**

అన్ని సంఘాల క్రైస్తవ బోధకులు చెప్పే మహాఘోరమైన అబద్ధం ఏమంటే **"ఆదివారం పునరుత్థాన దినము"** అనడం. అలా చెప్పి ప్రజలను మభ్యపరిచారు, అలా మోసగిస్తూ వచ్చారు, వస్తున్నారు. కాని వాస్తవంగా చెప్పాలంటే ఆదివారం పునరుత్థానం దినం కాదు. బైబిలు నెలల ప్రకారం మొదటి నెలయైన ఆబీబు 14వ తేదీ ఆయన మరణదినం ఆబీబు 17వ తేదీ ఆయన పునరుత్థాన దినం. బైబిలు ఖచ్చితంగా తేదీని చూపిస్తుంటే ఈ దొంగ బోధకులంతా వారమును చూపిస్తున్నారు. అసలు **"విశ్రాంతిదినములు"** ఎన్ని ఉన్నవో ఈ కలియుగ బోధకులకు తెలియనే తెలియవు. విశ్రాంతిదినమంటే శనివారము ఒక్కటే అనే ఈ గుడ్డి బోధకుల నమ్మకం.

1. వారపు విశ్రాంతిదినం (శనివారం) లేవీ 23:3, మత్తయి 28:1
2. నెల పొడుపు విశ్రాంతిదినం (న్యూ మూన్) సంఖ్యా 28:11, కొలస్సీ 2:16,17
3. పస్కా విశ్రాంతిదినం (అబీబ్ 14) లేవీ 23:5, 1కొరింథి 5:7
4. పు॥రొ॥ పండుగలోని 2 విశ్రాంతిదినములు (అబీబ్ 15,21) లేవీ 23:6-8, అ.కార్య 20:6
   **15**, 16, 17, 18, 19, 20, **21**
5. పెంతెకోస్తు పండుగ విశ్రాంతిదినం (ఒక ఆదివారం) లేవీ 23:15,16,21, అ.కార్య 2:1
6. జ్ఞాపకార్థ శృంగధ్వని విశ్రాంతిదినం (ఏతనీమ్ 1) లేవీ 23:24,25

7. పాప ప్రాయశ్చిత్తార్ధ విశ్రాంతిదినం (ఏతనీమ్ 10) లేవీ 23:26-32

8. పర్ణశాలల పండుగలోని 2 విశ్రాంతిదినములు (ఏతనీమ్ 15,22) లేవీ 23:39,40, యోహాను 7:2

**15**, 16, 17, 18, 19, 20, 21, **22**
**1** 2 3 4 5 6 7 **8**

మొదటి దినం విశ్రాంతిదినం, ఎనిమిదవ దినం విశ్రాంతిదినం –లేవీ 23:39

యషువ మెస్సీయ మరణ దినములలో వచ్చిన విశ్రాంతిదినములు

మొదటి నెలయైన ఆబీబ్ **14**, **15**, 16, **17**, 18, 19, 20, 21, **22**

**14 –** పస్కా విశ్రాంతిదినం

**15 –** పులియని రొట్టెల పండుగలోని మొదటి విశ్రాంతిదినం

**17 –** వారపు విశ్రాంతి దినం

**21 –** పులియని రొట్టెల పండుగలోని ఆఖరి విశ్రాంతిదినం

ఈ ఆదివారపు బోధకులకు తెలియవు. తెలిసినా మూగ కుక్కల్లా ఉంటారేగాని ప్రజలకు చెప్పరు. చెపితే వీళ్ళ దొంగబోధ బయట పడిపోతాదని భయం. మా ఏరియాలో సంస్థలు చాలా ఎక్కువ. అసలు నిజంగా వాక్య ప్రకారంగా చెప్పాలంటే సంస్థలు నడిపేవాళ్లు సాతాను సంబంధులు. యషువ మెస్సీయ, ఆయన శిష్యులు సువార్త బోధించారు గాని సంస్థలు నడపలేదు సంస్థల్లో పనిచేసే కూలిబోధకులు / జీతగాళ్ళు ఆయన సేవకులు కారు. వాళ్ళు సంస్థ బానిసలు, వాళ్ళు సంస్థ అధిపతి చెప్పినట్లు చేస్తారేగాని బైబిలు ప్రకారంగా వాళ్ళు చెయ్యరు, నడవరు, నడిస్తే వాళ్ళు బ్రతకలేరు. పైకి దైవసేవకులే గాని వాళ్ళు నూటికి నూరు శాతం సాతాను రాయబారులు. ఏ సంస్థ అయినా అంతే. **సంస్థల్లో సూపర్‌వైజర్లు గుంటనక్కలు. నేను వాక్యం ద్వారా ఋజువు చేస్తాను. ఎవడినైనా సరే నా యెదుటికి రమ్మనండి.** నిజంగా పరమతండ్రి చేత పిలవబడ్డవాడెవడూ సంస్థల్లో ఉండడు. ఒకవేళ వాడు సంస్థలో ఉన్నా పరిశుద్ధాత్మ వాడిని ఉండనివ్వదు. కేవలం బ్రతుకుదెరువుకోసం, డబ్బుకి అమ్ముడయ్యి, జ్యేష్ఠత్వం పోగొట్టుకొని, బానిసగా జీవించడాన్కి సంస్థానాధిపతికి అమ్ముకొని, బ్రతకలేక, సత్యం చెప్పలేక సంస్థలలో ఉంటారే గాని వాస్తవానికి దైవసేవకులై కాదు. ఒకసారి ఇదే విషయాన్ని నేను నొక్కి వక్కాణిస్తూ ప్రసంగం చేస్తుంటే ఒక జీతగాడు బాధ పడిపోయి "బ్రదర్, నేను సహవాసం కోసం సంస్థలో పనిచేస్తున్నానే గాని డబ్బుకోసం కాదు" అన్నాడు. అయితే నీవు జీతం తీసుకోవడం లేదా? అని అడిగితే "పనివాడు జీతానికి పాత్రుడని" ఉందిగదా అన్నాడు.

అసలు జీతం అంటే ఏమిటో నీకు తెలుసా? అని అడిగితే; నోరు ఎళ్ళకిత్తలేసాడు.

జీతగాడు గొఱ్ఱెల కాపరికాడు అని ఉంది. మరి దాని సంగతేమిటి? అని అడిగితే; ఇక మూగకుక్కని (యెషయా 56:10,11) అడిగినట్లే అయ్యింది. పౌలుది ఏ సంస్థ? పేతురుది ఏ డినామినేషను? అపోల్లోది ఏ శాఖ? అసలు నీ సంస్థ పేరు వాక్యానికి సరిపోతుందా? నీ సంస్థపేరు బైబిల్లో చూపిస్తావా? అని అడిగితే అసలు మాట్లాడడే.

1. బిలాము ఎందుకు ఇశ్రాయేలును శపిస్తున్నాడు? బాలాకు దగ్గర డబ్బుమాట తీసుకున్నాడు గనుక. సంస్థల్లో కూలిబోధకులు అంతే. సంస్థ కూలిబోధే చేస్తారు. మెస్సీయ బోధ చెయ్యలేరు.

2. మీరు సంఘాలలోకి ఇతరులనెవ్వరినీ బోధ చెయ్యడాన్కి రానిచ్చుట లేదు. ఎందుకో తెలుసా? (మీరేదో సత్యం చెప్పేస్తున్నారు అని కాదు ఇతరులు వచ్చి అబద్ధాలు బోధిస్తారు అనీ కాదు) మీ సంస్థరూల్సు, సంస్థానాధిపతి ఆదేశం మేరకు మీరు వాడికి బానిసై ఇతరులను రానివ్వడం లేదు. మీరు రానివ్వరని బైబిలే చెప్తుతుంది. చదవండి. మత్తయి 23:34-35.

3. మీరు ఎంత దైవసేవకుల్లా నటించినా, ప్రజలను మభ్యపరిచినా, మీరు కూలి బోధకులే; మీరు దేవుడ్ని అడ్డుపెట్టుకుని బ్రతుకుతున్నారే గాని నిజానికి మీరు ఆయన తాలూక వారు కారు బైబిలే చెపుతుంది. చదవండి; మీకా 3:11 అయినను మీరు యావెను ఆధారం చేసుకొని యావె మన మధ్య ఉన్నాడు. మనకు ఏ కీడు రానేరదని అనుకుని సంతృప్తి కాదు స్వయం తృప్తి (Self Satisfaction) పడుతున్నారు. మీరు నమ్మినా నమ్మకపోయినా, మీరు అమ్ముడుపోయిన సంస్థ బానిసలు. చదువుకోండి మీ వాక్యాలు : మీకా 3:11,12, న్యాయాది 17:10, 18:4, మత్తయి 28:15, ద్వి॥వాక్య 5:6, యోహాను 10:12, 1 రాజులు 12:31, మార్కు 14:11, ఇంతకీ జీతం అంటే ఏమిటో చెప్పలేదేంటి అంటారా? నిజమైన సువార్తికుడికి జీతం విశ్వాసి యిచ్చే దశమభాగం (సంఖ్యా 18:21,31) అంతే గాని సంస్థానాదిపతి యిచ్చే కూలి / కిరాయి / జీతం కాదు.

**ఓ సంస్థ కూలి బోధకుడా! ఓ సంస్థ సూపర్‌వైజరూ! నిన్ను నీవు అమ్ముకొని సంస్థలోనే కొనసాగుతావా? లేక నీవు ఆయనను నమ్ముకొని సంస్థ నుండి బయటకు వస్తావా? సంస్థలో అన్నీ దొరుకుతాయి, చాలా హాయిగా ఉంటాది. కాని ఆఖరున అగ్నిగుండం కాచి ఉంది.** విశ్వాసం అనేది శ్రమతో కూడినది, శ్రమలు అనుభవించి పరలోకం చేరాలి. (అ॥కార్య 14:22, ప్రకటన 7:14) ఈ లైన్‌లో ఉన్నవాడిని ఎవరూ పొగడరు; బాధిస్తూ ఉంటారు, హింసిస్తూ ఉంటారు, చెడ్డవారిగా ముద్రవేసి ప్రక్కకి తీసేస్తారు (లూకా 6:20-23), మత్తయి 5:1-12) కాని వీరు పరలోకంలో గొప్ప ఫలముతో సూర్యునివలె తేజరిల్లుతారు.

ఒకసారి రాజమండ్రిలో **"ది పెంతెకోస్తు మిషను"** పాస్టరుతో మాట్లాడడాన్కి వెళ్లాను. అతనికి సత్యం చెప్పాలని ఆశించాను. రావడానికే అయ్యగార్కి చాలా సమయం పట్టింది.

గౌరవము మర్యాద అసలు లేనేలేదు. నేనే అతనిని బలవంతంపై కూర్చుండబెట్టి మాట్లాడడాన్కి ప్రయత్నించాను. **"మీరు ఒక సంస్థలో పనిచేస్తున్నారు. మీరు మీ సంస్థ చెప్పినట్లు చెయ్యివలసిందే గాని దానికి వ్యతిరేకంగా మీరేమీ చెయ్యలేరు గనుక నాకొక చిన్న సహాయం చెయ్యండి, అదేమంటే మీ సంస్థ రూల్స్‌ని, రెగ్యులేషన్స్‌ని మార్చేవారెవరో నాకు చెపితే నేను వారితో మాట్లాడవలసినవి చాలా ఉన్నాయి. వారితో మాట్లాడతాను"** అని అన్నాను అంతే.

మీరు ఎవరు ఏమిటి అని అడిగాడు. నా విషయం అంతా చెప్పాను. ఇక చూడండి ఆయన గారు చూపిన ఆవేశం ఇంత అంత కాదు, పెద్దపెద్ద కేకలు, అరుపులు, తిట్లు, ఆయనగార్కి బి.పి రేజ్ అయ్యిపోయి, ఆవేశపడిపోతూ చిందులు వేసేసాడు. నేను మౌనంగానే ఉన్నాను. కాని అతను చాలా రెచ్చిపోయాడు కొట్టే అంత పనిచేసాడు. నన్ను మాట్లాడన్వివడం లేదు. 20 సం॥రాల నుండి నా బోధ అతనికి తెలుసంట, నా మీద ఏదో యాక్షన్ తీసుకుందామనుకున్నారట. కాని వదిలేస్తున్నారట. నీ అంతు చూస్తాము అని బెదిరించడం మొదలెట్టాడు. నేనేమైనా ఎదిరిస్తే అతనికి ఇంకా బి.పి రైజ్ అయ్యిపోయి ఎక్కడైనా క్రింద పడిపోతాడేమో అని నేనే భయపడి మౌనం వహించాను. చూడండి ఇతని స్తితి. భక్తికి అందరూ అడ్డుబండలే అనుకుని బాంధవ్యములను వదలుకొని **సర్వమూ వదిలి ఆ మిషనులో చేరాడు. ఇతనికి నిజం తెలియదు. ఆ సంస్థ అతనిని పోషిస్తుంది. సంస్థకి కట్టుబడి ఉన్నాడే గాని ఎవరు ఏమి చెప్పినా వినడు. ఇతరులెవరూ ఇతని దృష్టిలో భక్తులు కారు. స్వనీతి, తానే పరిశుద్ధుడుననే అహంకారం. అతని సంస్థ చేసేది వాక్యానికి వ్యతిరేకమే అయినా సరిదిద్దుకోవడాన్కి ప్రయత్నించడు. వేషం మాత్రం వేసాడు భక్తిపరుడిలా; పరిశుద్ధాత్మ పొందాడట, ఇదే నా పరిశుద్ధాత్మ యొక్క క్రియలు?** మనం నడిచే చట్టం వాక్యానికి తప్పు అయినపుడు దానిని మార్పు చేసుకోవలసిన బాధ్యత మన మీద లేదా? **"ది పెంతెకోస్తు మిషను"** చట్టం వాక్యానికి వ్యతిరేకం. నేను వాక్యం ద్వారా ఋజువు చేస్తాను. మార్చుకుంటారా వాక్య ప్రకారం? దానియేలు గ్రంథంలోని రాజులే వారి శాసనాలను మార్చుకున్నారు. వీళ్ళు ఎంత? ఎదిరించి అడిగితే వీళ్ళకి అహం దెబ్బతింటుంది. అడగకపోతే వీళ్ళేదో మహాభక్తుల్లా పోజులిస్తున్నారు. ప్రజల్ని మోసగిస్తున్నారు. బైబిలంతా పరిశీలించండి. అన్ని సమాజాలకు ఒకే క్రమం ఉంది. ఎవడి యిష్టం వచ్చిన బోధవాడు చెయ్యడాన్కి బైబిలు అనుమతించడం లేదు. వీళ్ళు బైబిలుకే విరోధులు గనుక విడిపోయి ఎవడి యిష్టం వాడు నేరవేర్చుకుంటున్నాడు. (న్యాయాధి 21:25, సామెతలు 18:1, యెషయా 4:1)

1. అన్ని సమాజాలకు బాప్తిస్మం ఒక్కటే.
2. అన్ని సమాజాలకు ఆరాదన దినం ఒక్కటే.
3. అన్ని సమాజాలకు రొట్టె – ద్రాక్షారసం ఒకే ఒక్క రోజు
4. అన్ని సమాజాలకు బోధ ఒక్కటే.
5. అన్ని సమాజాలకు ఆరాధన క్రమం ఒక్కటే.
6. అన్ని సమాజాలకు విశ్వాసం ఒక్కటే
7. అన్ని సమాజాలకు ఎలోహీం ఒక్కడే
8. అన్ని సమాజాలకు పండుగలు బైబిలులో ఉన్నవే
9. అన్ని సమాజాలకు నియామక కాలములు కూడా అంతే
10. అన్ని సమాజాలకు బైబిల్ కేలండర్ ఒక్కటే
11. అన్ని సమాజాలకు బైబిల్ ఒక్కటే
12. అన్ని సమాజాలకు ఆయన పేరు ఒక్కటే

ఎవడు పెట్టాడు ఈ డినామినేషన్లు? మతశాఖలు? ఈ గ్రూపులు? గ్రూపు రాజకీయాలు? మానవులు కల్పించిన కల్పనాకథలు? మీరు నమ్మినా నమ్మకపోయినా సాతాను మతశాఖల నాయకుల మనస్సులో ఉంది. సంస్థానాధిపతుల శాసనాల్లో ఉంది. డినామినేషను పెద్దలలో ఉంది. వాళ్ళ కమిటీలలో ఉంది. అందుకే వాళ్ళ చట్టాలను వాక్య ప్రకారంగా జీవించడాన్కి మార్చుకోరు. మనలను పరలోకం తీసుకువెళ్ళేది వాక్యంగాని ఈ చెత్త క్రైస్తవ సంస్థలు కాదు, సంస్థానాధిపతులు కారు, సూపర్‌వైజర్‌లు అంతకన్నా కాదు. **అందరికీ ఒకే మార్గం ఆయనే యషువ మెస్సీయ. ఆయన బోధను పరిశీలించండి, ఆయన అడుగులను వెంబడించండి. ఆయన ద్వారానే మనం పరలోకరాజ్యం చేరగలం.**

*అన్ని సమాజములకు ఒకే క్రమం. యూదులకు – అన్యులకు ఒకే కట్టడ.*

**"సమాజమునకు అనగా మీకును మీలో నివశించు పరదేశికిని ఒక్కటే కట్టడ., అది మీ తరతరములకుండు నిత్యమైన కట్టడ., యావె సన్నిధిని మీరున్నట్లే పరదేశియు ఉండును. మీకును మీ యొద్ద నివశించు పరదేశికిని ఒక్కటే యేర్పాటు, ఒక్కటే న్యాయవిధి యుండవలెను."** సంఖ్యా 15:15,16.

*Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram - 533 253, E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma ©* *. All Rights reserved*